విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 05 మే 2025   8 పేజీలు

అధికారుల కనుసన్నల్లో...

అక్రమ నిర్మాణాలు!

నగరపాలక సంస్థ సర్కిల్-3లో టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారుల కనున్నల్లో అనధికారిక నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వీటిని నివారించాల్సిన కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణ దారులు, బిల్డర్లు నుంచి భారీగా ముడుపులు పుచ్చుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

- నిర్మాణదారుల నుంచి భారీగా మామూళ్లు
- కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి
- పరిశీలించి చర్యలు తీసుకుంటాం : చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వీఎంసీ టౌన్‌ప్లానింగ్ నుంచి ప్లాన్ ఒకటి తీసుకుని నిర్మాణాలు మరో చేపట్టటంతో పాటు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అనధికారిక ఫ్లోర్లు నిర్మిస్తున్నారు. ఇందుకు కొందరు అధికారులు కాసులకు కక్కుర్తిపడి భవన యజమానులు, బిల్డర్లుతో కుమ్మక్కై ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్‌తో నిర్మించినందుకు ఒక రేటు, దానిపైన అనుమతులు లేని అదనపు ఫ్లోర్ నిర్మించుకున్నందుకు నిర్మాణదారుల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు కొందరు భారీగా దండుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా నగరపాలకసంస్థ ఖజానాకు భారీ నష్టం వాటిల్లటంపై పలు విమర్శలు వస్తున్నాయి. డీవియేషన్లు, అనధికారిక ఫ్లోర్లు నిర్మాణాలపై పలు ఫిర్యాదులు వచ్చినా బాండ్లు ఉన్నా యంటూ నిర్మాణదారులు, అధికారులు బుకాయించటంపై పలు విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన

మిగతా 2 లో ...

పటమట శివశంకర్ రోడ్డులో నిర్మిస్తున్న అనధికారిక పై అంతస్తు

గాలివాన బీభత్సం

- విరిగిపడిన చెట్లు
- కూలిన హోర్డింగులు
- కలెక్టర్ లక్ష్మీశా క్షేత్రస్థాయి పర్యటన
- 'నీట్'కు పరీక్షకు తొలగిన అడ్డంకులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రతిరోజు ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరయ్యే నగరవాసులు ఆదివారం ఉదయం ఒక ఆహ్లాద వాతావరణం అనుభవించారు. ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. క్షణాల్లో చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చల్లనిగాలులు ఉన్నట్టుండి ఈదురుగాలులుగా మారాయి. ఈ గాలుల దెబ్బకు పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలాయి. వాణిజ్య ప్రచారం కోసం రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన హోర్డింగులు రోడ్లపై కుప్పకూలాయి. ఇవన్నీ గాలివాన వచ్చిన సమయంలో సాధారణంగా జరుగుతాయి. కానీ ఈ ఆదివారం లక్షలాదిమంది నీట్ అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సిన సమయంలో జరగడంతో

మిగతా 2 లో ...

కౌలు రైతుల సమస్యలు

పరిష్కరించండి

6న గుంటూరులో రౌండ్‌టేబుల్ సమావేశం : పీవీ జగన్నాథం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని ఏపీ కౌలు రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పీవీ జగన్నాథం అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్ కౌలు రైతు సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి కౌలు రైతులకు ఎటువంటి సహాయ సహకారాలు అందడంలేదని మండిపడ్డారు. గుర్తింపు కార్డులు, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మే 6వ తేదీన గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కౌలు రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంజుల విఠల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ రైతుపేట చంద్రరాజేశ్వరరావుభవన్‌లో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభ వాల్ పోస్టర్స్ విడుదల చేస్తున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, తదితరులు

కార్మికులు హక్కులు సాధించుకోవాలి

చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : పెట్టుబడిదారి ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడి హక్కులు సాధించుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. ఆదివారం మంగళగిరి మండ లం చిన్నకాకాని గ్రామంలోని సీపీఐ కార్యాలయం వద్ద మేడేను పురస్కరించుకొని సీపీఐ చిన్నకాకాని గ్రామ మాజీ పంచాయతీ సర్పంచ్ యార్లగడ్డ సుబ్బారావు విగ్రహానికి సీపీఐ చిన్నకాకాని

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు హక్కులు సాధించుకోవాలి

గ్రామ మాజీ కార్యదర్శి గౌరినేని సాంబశివరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. చిన్నకాకాని గ్రామంలోని పలు సెంటర్లలో 25 సీపీఐ దిమ్మెల వద్ద ఎర్రజెండా అరుణ పతాకాలను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, రైతు సంఘం నాయకులు జూటూ శంకర్రావు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కటారి జేసుదాసు, యార్లగడ్డ అంకినీడు ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను బైక్ ర్యాలీ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జాలాది జాన్ బాబులు మాట్లాడుతూ మే డే అంటే ఒక స్ఫూర్తి అని, కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం పోరాడి రక్తం చిందించిన చరిత్రాత్మక ఘట్టమని వారు గుర్తుచేశారు. కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు విరోచిత పోరా టాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం అత్యంత దుర్మార్గం మైన చర్య అని వారు ధ్వజమెత్తారు. దేశ సంపాదన మొత్తం పెట్టుబడిదారులకు దోచిపెడుతూ కార్మికవర్గ శ్రమ దోపిడీ చేస్తున్నారని వారు మండిపడ్డారు. కార్మికుల రక్తాన్ని చెమటను పెట్టుబడిదారులకు దోచుపెడుతున్నారని వారు విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజురోజుకు పెరిగిపోతున్న ధరలతో సామాన్యుడు బతకలేని స్థితిలో ఉన్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రాజధానికి నిధులు ఇవ్వకుండా ప్రత్యేక హోదా ఇవ్వకుండా, నాయకులను పొగడ్తలతో సభ జరిగిందని వారు అన్నారు. ఇదేవిధంగా దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజుకి పెరిగిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులు చట్టాలు నేటి పాలకులు తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని వారు ఆరోపించారు. కార్మిక శక్తులకు రాయితీలు ఇస్తూ పేద మధ్యతరగతి వర్గాలపై మోయలేని భారం నరేంద్ర మోదీ ప్రభుత్వం వేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు చేయాలని వారు అన్నారు. ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో పార్టీ నాయకులు, కార్మికులు, కర్షకులు, ప్రజాతంత్రవా దులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్కమల్ల నాగేశ్వరరావు, ఇంటూరి గోపిరాజు, మంచా వెంకటగిరి, ఇంటూరి వీరనారాయణ, కటారి జోజి, పత్తిపాటి బాలస్వామి, కె.చిన్న సాంబయ్య, వేల్పూరి నరసింహారావు, కారుమంచి లక్ష్మయ్య, రామినేని శ్రీనివాసరావు, చలివేంద్రం వీరయ్య, కుక్కమాల్ల బుల్లయ్య, కుక్కమాల ధను, పొదిలి మరియదాసు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఉపసమనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో అకాల వర్షం కురియటం తో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిరోజు 38 డిగ్రీలు వరకు ఎండలు అధికంగా వేయడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆదివారం ఒక మోస్తరు గాలులతో కూడిన భారీ వర్షంతో కొంత ఉపసమనం పొందారు.

కల్లాల్లో తడిసిన పసుపు

విశాలాంధ్ర-ఉయ్యూరు : మండలంలో ఆదివారం తొలకరి జల్లుతో పుడమి తల్లి పులకరించింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈదురుగాలితో కూలిన భారీ వర్షం పడింది. పట్టణంలోని ప్రధాన వీధులు జలమయ్యాయి. రైతులు నారు పోసేం దుకు సంసిద్ధమయ్యే సమయంలో వర్షం పడటం వారికి ఆనందాన్ని ఇచ్చి నప్పటికీ పలుచోట్ల పసుపు పంటలు వండి ఆరబోసిన కళ్ళాలు జలమైనాయి. నీట మునిగిన పసుపుతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు మళ్లీ ఎండ వచ్చి ఆ పసుపు ఎండితే గాని వెళ్తితే గాని అమ్మటం కుదరదని వారు ఆపారు వాపోయారు.

అధికారుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు

తరువాత 2, 3 నెలలుగా నగరంలో ఎక్కడాలేని విధంగా సర్కిల్-3లో అనధికా రిక భవన నిర్మాణాలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను సొమ్ము చేసుకుని రూ.లక్షలు దండుకుంటూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. నిబంధనలు మేరకు అధనపు ఫ్లోర్‌కు బాండ్లు ముసుగులో అక్రమ నిర్మాణదారులతో కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు అనధికార నిర్మాణాలకు డీల్ కుదుర్చుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. తాజాగా సర్కిల్-3లోని పటమట, అయ్యప్పనగర్, ఎలక్ట్రిసిటీ కాలనీ, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో ఇబ్బడి ముబ్బడిగా జరుగుతున్న అనధికారిక భవన నిర్మాణ దారుల నుంచి గత కొన్ని నెలల్లోనే అరకోటి వరకు దండుకున్నట్లు కార్పొరేషన్‌లో చర్చ జరుగుతుండటం విశేషం.

అనధికారిక నిర్మాణాలు ఇలా..

13వ డివిజన్ పటమట వల్లూరి కాశీనాథ్ వీధిలో బిల్డర్‌తో కలసి టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారుల ఆశీస్సులున్నట్లు విశ్వసనీయ సమాచారం. 14వ డివిజన్ పటమట శివశంకర్ రోడ్‌లో 200 గజాల స్థలంలో నిర్మాణానికి కేవలం 90 గజాలకే ప్లాన్ తీసుకుని సదరు భవన యజమాని మొత్తం స్థలంలో మూడు ఫ్లోర్లు నిర్మించారు. అదీ చాలక దానిపైన అనధికారికంగా మరో ఫ్లోర్ నిర్మిస్తున్నా అధికారులకు తెలిసి కూడా పట్టించుకోలేదు. దీనిపై పలు ఫిర్యాదులు రావటంతో రంగంలోకి దిగిన ఓ బిల్డింగ్ ఇనస్పెక్టర్ అదనపు ఫ్లోర్‌కు బాండ్లు కొనుగోలు చేసినట్లు చెప్పటం తప్ప ఆధారాలు చూపించకపోవటం గమనర్హం. ఈ డీల్‌లో భవన యజమాని నుంచి ఓ టౌన్ ప్లానింగ్ అధికారి రూ.3లక్షలు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా పటమటలో గడిచిన కొన్ని నెలల్లో అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. నగరంలోనే అత్యంత విలువైన బందరు రోడ్డులో పంచాయితీ రాజ్ కార్యాలయాన్ని ఆనుకుని స్టిల్ట్+జీ+2కు అనుమతులు తీసుకున్న భవన యజమానిక దానిపై పెంట్ హౌస్ నిర్మిస్తుండటంపై అధికారులకు ఫిర్యాదు రావటంతో వాటర్ ట్యాంక్ పేరుతో బుకాయిస్తున్నట్లు సదరు ఫిర్యాదు దారుడు వాపోయారు.

ఈ వ్యవహారంలో ఓ బిల్డింగ్ ఇనస్పెక్టర్, ఓ టీపీవో, మరోపై అధికారి కలిసి వాటాలు పంచుకున్నట్లు స్థానికులు చర్చించుకోవటం విశేషం. ఇలా 3 నెలల వ్యవధిలోనే సర్కిల్-3లో కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు సుమారు 50 లక్షలు వసూళ్ల చేసినట్టు ప్రచార మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా కార్పొరేషన్‌కు నష్టం కలిగించే అనధికారిక నిర్మాణ దారుల నుంచి రావాల్సిన మొత్తాన్ని రాబట్టటంతో పాటు వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటా ...

సర్కిల్-3 టౌన్‌ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అనధికారిక భవన నిర్మాణాలపై నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్‌ను విశాలాంధ్ర ప్రతినిధి వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. నిబంధనలు అతిక్రమించే వారెవరిపైనైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్

గాలివాన బీభత్సం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నీట్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరేందుకు రవాణా సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వాయు వేగంతో స్పందించారు. పాలీ క్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, హనుమాన్ పేట తదితర ప్రాంతాలకు ఈదురుగాలులు ప్రారంభమైన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, కార్పొరేషన్ సిబ్బందిని వెంట తీసుకుని క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఎక్కడెక్కడ చెట్లు కూలాయో.. హూర్డింగులు విరిగిపడ్డాయో క్షణాల్లో సమాచారం సేకరించారు. నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలలో మోటార్లతో నీటిని వెంటనే తోడించారు. నగరంలో నీట్ పరీక్ష కేంద్రాలకు వెళ్లే ప్రతి మార్గాన్ని రవాణా వాహనాలకు ఇబ్బంది లేకుండా తక్షణం చక్కదిద్దారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా నీటి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు అనే విషయం దృష్టిలో పెట్టకొని ప్రతి విద్యార్థి నిర్ణీత వ్యవధిలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పరిస్థితులు చక్కదిద్దారు. జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అప్పటికప్పుడు సమన్వయం చేశారు. సాధారణ సందర్భాల్లో కంటే విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఇటువంటి ఇబ్బందికర పరిస్థి తులు తలెత్తినప్పుడు జిల్లా యంత్రాంగం ఎంత వేగంగా స్పందిస్తుందో కలెక్టర్ క్షేత్రస్థాయిలో చేసి చూపించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈరోజ ఉదయం అరగంటలో 147 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిందని తెలిపారు. ఈ రోజు రేపు వాతావరణ లో మార్పులు ఉంటాయని ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేశామన్నారు . ప్రజలు తగు జాగ్రత్తల తో అప్రమత్తంగా ఉండాలని, ఈదురు గాలులకు చెట్లు కూలిపోయే అవకాశం ఉందని చెట్ల కింద వాహనాలు నిలపకుండా భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. వర్షాలు పడే సమయంలో తప్పని సరైతేనే బయటకు రావాలని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే కలెక్టరేట్లో ప్రజల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా 9154970454 నంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా రానున్న రెండు రోజుల్లో ఇటువంటి గాలి.. వాన వాతావరణం ఉంటుందన్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లిన పౌరులు గాలి వాన వాతావరణం కనిపిస్తే ఎక్కడ ఉన్నవారు అక్కడే ఆగిపోవాలన్నారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పౌరులు నిర్లక్ష్య ధోరణి తో ఇబ్బందులు గురికావద్దని సూచించారు.జిల్లా ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా కలెక్టర్ కార్యాలయం తక్షణం స్పందిస్తుందని ఇరవై నాలుగు గంటలు కంట్రోల్ రూమ్ లో అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : రాజేంద్రబాబు

విశాలాంధ్ర-విజయవాడ(నందిగామ) : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్‌ను నందిగామ రైతుపేట చంద్రరాజేశ్వరరావు భవన్‌లో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు.నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటించారు, కానీ మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి ఆ హామీ అమలు కాలేదని, తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని, మోదీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు. 2025 మే 15-18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో నాలుగు రోజుల పాటు జరగనున్నాయని, ఈ మహాసభలకు వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు,ఈ మహాసభల్లో ఆయా రాష్ట్రాలలో యువజన రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు ఉంటాయని, అనంతరం తీర్మానాల ద్వారా భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ఎం. ఈశ్వరాచారి, విష్ణు, మనోజ్ లు పాల్గొన్నారు.

సమ్మోహనం వల్లభజ్యోశ్యుల శ్రీదత్త నాట్య అరంగేట్రం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అభ్యాసం నుంచి పూర్తిస్థాయిలో ప్రథమంగా కళ ప్రదర్శననిచ్చే స్థితికి రావటమే అరంగేట్రం. చింతా రవి బాలకృష్ణ పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాలలో వల్లభజ్యోశ్యుల శ్రీ దత్త కూచిపూడి నాట్య అరంగేట్రం నాట్యంపై అతనికి గల శ్రద్ధ, పట్టుదలతో కూడిన కృషి కనబరిచింది. యువ నాట్యాచార్యుడు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ సుశిక్షణలో శ్రీ దత్త అరంగేట్రం ముగ్ధులను చేసింది. ప్రదర్శన నాట, మోహన, ఆరాణ, ముఖారి, కేదారగౌళ రాగాలలో గం గణపతి, తులువ రాజేంద్ర శబ్దం, అన్నమయ్య సంకీర్తన, థిల్లానా అంశాలను ఆహార్యం, ఆంగికం, వాచకం, ముఖాభినయంతో చక్కగా ప్రదర్శించాడు. నట్టువాంగం డాక్టర్ చింతా రవిబాలకృష్ణ చేయగా గాత్ర సహకారం సుధా శ్రీనివాస్ అందించారు. మృదంగం, వయోలిన్, వేణువులతో హరనాథశాస్త్రి, పి ఆంజనేయులు, కుమార్ బాబులు సహకరించి ప్రదర్శనకు నిండుదనాన్ని చేకూర్చారు.

గుండెపోటుతో విశ్రాంతి అధ్యాపకులు బొబ్బా శ్రీనివాసరావు మృతి

విశాలాంధ్ర-గన్నవరం : విశ్రాంతి అధ్యాపకులు బొబ్బా శ్రీనివాసరావు మృతి 69 శ్రీనివాసరావు వీ కే ఆర్ కళాశాలలో అధ్యాపకులు గా పని చేసారు. ఆయనకు భార్య ఒక కుమార్తె ఉన్నారు. గూడవల్లి వెంకట సుబ్బయ్య (TGVS) గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నారు. ఆయన భౌతిక కాయానికి సోమవారం మధ్యాహ్నం గన్నవరంలో అంతిమక్రియలు జరుగుతాయని కుటంబ సభ్యులు తెరిపారు.

పిడుగుపాటుకు యువకుడి మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : పిడుగుపాటుకు బాపట్ల జిల్లా గాజులంక మార్గమధ్యంలోయువకుడు మృతి చెందిన సమాచారంతో కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలం కోసూరులో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ ఘటనకు ఘంటసాల మండలం శ్రీకాకుళం వీఆర్ఓ దగాని గోపితో సేకరించిన వివరాలివే....కోసూరు గ్రామానికి చెందిన వెల్డింగ్ వర్కర్ మాతంగిసుప్రదీప్ స్నేహితుడు పాగోలు అనిల్ కుమార్.తో కలసి ద్విచక్ర వాహనంపై ఆదివారం బాపట్ల జిల్లాలోనిగాజుల్లంకలో నిర్వహించే పని గురించి మాట్లాడుకోవడానికి వెళ్లారు. మార్గమధ్యంలో వాతావరణం మారి గాలులతో కూడిన పిడుగుపడటంతోసుప్రదీప్ ముఖానికి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన అతని స్నేహితుడు అనిల్ నువైద్య సేవ నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ సమాచారం తెలియడంతో తల్లిదండ్రులైన మాతంగి వెంకటేశ్వరమ్మ మాతంగి రాంబాబు, మృతిని సోదరుడు, మృతుని భార్య స్వప్న, గ్రామస్తులతో వెళ్లారు. కాగాసుప్రదీప్ సమీప బంధువైనదగాని గోపి (కోసూరు) ఘంటసాల మండలంశ్రీకాకుళంవిఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు. పిడుగుపాటుకు చనిపోయిన సుప్రదీప్ కు మూడు సంవత్సరాలు కదా వివాహంకాగా 2 ఏళ్ల కుమారుడు నట్లు బంధు వర్గాలు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై యువకుల దాడి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అమరావతిలో శనివారం నిర్వహించిన ప్రధాని మోదీ బహిరంగసభకు బస్సు నడిపిన పాపానికి డ్రైవర్‌పై కొందరు ఆకతాయిలు దాడికి పాల్పడిన ఘటన విస్సన్నపేటలో జరిగింది. అమరావతి సభ కార్యక్రమానికి విస్సన్నపేట మండలంలోని గ్రామాల నుంచి ప్రజలను తరలించేందుకు ప్రభుత్వం బస్సులు ఏర్పాటు చేసింది. మండలంలోని పుట్రేల పంచాయతీ శివారు జానలగడ్డలో విజయవాడ విద్యాధరపురం డిపోకు చెందిన బస్సును ఏర్పాటు చేశారు. ఉదయం మోదీ సభకు జనాన్ని తీసుకెళ్లి, తిరిగి తీసుకొస్తుండగా బస్సులో ప్రయాణిస్తున్న జానలగడ్డ గ్రామానికి చెందిన గొర్ల అవినాష్‌రెడ్డి, ఐలూరి అనిల్‌కుమార్‌రెడ్డి అనే యువకులు విజయవాడకు చెందిన డ్రైవర్ పోతుల శివవిష్ణుపై అకారణంగా దాడికి పాల్పడ్డారు. డ్రైవర్ సీటు సమీపంలో ఉన్న జాకీరాడ్లు తీసుకుని దాడి చేయటంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో ఉన్న మిగిలిన ప్రయాణికులు దాడికి పాల్పడిన యువకులను పటుకుని, బస్సులోనే కట్టివేసి, విస్సన్నపేట పోలీసులకు అప్పగించారు. పోలీసులు తీవ్రగాయాల పాలైన డ్రైవర్ శివవిష్ణును తొలుత విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి, మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని ఆర్టీసీ ప్రత్యేక వైద్యశాలకు తరలించారు. దాడి సమయంలో సదరు యువకులు మత్తులో ఉన్నారని, వారు మద్యం సేవించారా, లేక మరేదైనా మత్తు పదార్థాలు ఉపయోగించారా అనే విషయం తమకు అర్థం కాలేదని ప్రయాణీకులు తెలిపారు.

దుర్గగుడిలో మహిళా సెక్యూరిటీ గార్డుపై విలేకరి దాడి!

పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ దుర్గగుడి మహిళ సిబ్బందిపై విలేకరి దురసు ప్రవర్తించి, దాడికి పాల్పడ్డాడు. ఈఘటన ఆదివారం ఉదయం విజయవాడ దుర్గగుడిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ మహంతిపురంకు చెందిన యాండ్రపు వెంకట లావణ్య(38) 8 సంవత్సరాలుగా దుర్గగుడిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తుంది. తన పై విలేకరిగా చెప్పుకునే మోహన్ అనే వ్యక్తి అసత్యాప్రచారాలు చేస్తున్నాడని, మోహన్‌ను అడిగింది. దీంతో ఇద్దరికి గోడవ జరిగింది. ఆ గోడవలో మోహన్ మహిళా సెక్యూరిటీ గార్డు చెంప పై బలంగా కొట్టి, అసభ్యకరంగా బూతూరు తిడుతూ దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా నీట్-2025

జిల్లాలో 13,625 మందికి 13,455 మంది (98.75 శాతం) హాజరు

మొదట్నుంచి ప్రతి దశలోనూ అధికారుల అప్రమత్తత

పరీక్ష నిర్వహణ తీరును నిరంతరం పర్యవేక్షించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆదివారం నిర్వహించిన నీట్-2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ఎన్‌టీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించినట్లు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో 28 కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరీక్ష జరగ్గా.. 13,625 మంది అభ్యర్థులకుగాను 13,455 మంది (98.75 శాతం) హాజరైనట్లు ఆయన వెల్లడించారు.కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం నగరంలోని పీఎస్‌సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు, సీటింగ్ అరేంజ్‌మెంట్ సరిగా ఉందా? లేదా? తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై నిర్వహణ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక పరీక్షను లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు.. ఇలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

మహర్షి భగీరథ జయంతి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కారవేదిక సమావేశపు మందిరంలో ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు మహర్షి భగీరథ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథుని స్ఫూర్తితో జీవితంలో అనుకున్నది సాధించవచ్చని, తాను తపస్సు నాచరించి గంగను దివి నుంచి భువికి దించిన మహా తపస్వి అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచిన ఆయనను ఆదర్శంగా తీసుకుని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. జిల్లా రెవెన్యూ శాఖ అధికారి కే. చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రయత్నానికి మారుపేరు భగీరథ మహర్షి అని, ప్రయత్న స్ఫూర్తితో అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వీరాంజనేయ ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సగర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించ్చారు. ఈనెల 4 నుండి మే 31 వరకు కోచింగ్ నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కె డి సి ఎ , బీవీ సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెక్ట్స నందు శిక్షణ తీసుకుం టున్న క్రీడాకారులకు మీసాల మనోజ్ కుమార్ సౌజన్యంతో క్రికెట్ బ్యాట్స్ బ్యాటింగ్ గ్లోవ్స్, క్రీడా సామాన్లు ఎమ్మెల్యే తాతయ్య చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ క్రికెటర్లు, బీవీ సుధీర్ మనోజ్ కుమార్ పితాని శ్రీనాథ్ పాల్గొన్నారు.

గోషా లైట్స్ కాలేజీలో విద్యార్థుల మధ్య వార్

రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడిన విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ కానూరు మురళినగర్‌లోని పీఎన్ఆర్ ప్లాజాలోని గోషా లైట్స్ కళాశాలలో విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. గోశాల కళాశాలలో జరిగిన ఘటన చూస్తే ఏమాత్రం క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా కనిపించడంలేదని, రెండు గ్రూపులుగా విద్యార్థులు విడిపోయి ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడమే కాకుండా కళాశాలలో ఉన్నటువంటి ఫర్నిచర్ ధ్వంసం చేశారన్నారు. ఘటన స్థలానికి పెనమలూరు పోలీసులు చేరుకుని విద్యార్థులని అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇలాంటి ఘటనలు జరగడానికి కారణం ఏప్రిల్ 24వ తేదీ నుంచి విద్యార్థులకు అందరికి కూడా సెలవులు ప్రకటించాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఏమాత్రం సెలవులు ఇవ్వకుండా విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు తుంగలో తోక్కుతూ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఘటన పై ఉన్నత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ కమిటీ వేయాలని, అదేవిధంగా సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లోని ఇన్‌స్పెక్టర్లు రౌడీలను హెచ్చరించారు. ఆదివారం విజయవాడ ఇన్‌ఛార్జ్ పోలీస్ కమిషనర్ శ్రేష్ట త్రిపాటి ఆదేశాల మేరకు పోలీస్ కమిషరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ల్లో రౌడీలు, లా అండ్ అర్డర్ రౌడీలు, క్రైమ్ సస్పెక్ట్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు సత్రవర్తనతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని సూచించారు. ఏమైనా సమాచారం ఉంటే ప్రతి విషయాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరి పై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందన్నారు.

అటవీసంపద అన్యాక్రాంతం!

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో సామాజిక అటవీ విభాగంకు చెందిన అటవీ సంపద అన్యాక్రాంతమవుతోంది. పర్యవేక్షణ కొరవడి, కనీసం పట్టించుకునే వారు లేకపోవటంతో కలప చోరులు తరచుగా తమ చేతివాటం చూపుతున్నారు. ఇక్కడ చోరీకి గురైన సంపదపై విచారించేందుకు సదరుశాఖ అధికారులు పోలీసుశాఖకు ఫిర్యాదులు కూడా చేయకపోవటం అనుమానాలకు తావిస్తోంది. విస్సన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం వృక్ష సంపద పెంపు లక్ష్యంగా స్థలాన్ని లీజుకు తీసుకుని, కొంతభాగం నరేగా పథకానికి, మరికొంత భాగం సామాజిక అటవీశాఖకు కేటాయించింది. నరేగా అధికారులు తమకు కేటాయించిన స్థలంలో జామాయిల్, ఎర్రతురాయి, పచ్చతురాయి, కానుగ వంటి పలు రకాలైన విత్తనాలతో మొక్కలు అభివృద్ధి చేసి, కొన్నింటిని సామాజిక అటవీశాఖకు పంపిణీ చేస్తారు.

నరికివేతకు గురవుతున్న జామాయిల్ చెట్లు

మరికొన్నింటిని తమశాఖ పరిధిలో పనిచేసే కూలీల ద్వారా నాటించి, వృక్ష సంపద పెంపు దిశగా కృషి చేయాల్సి ఉంది. అటవీశాఖ అధికారులు తమకు పంపిణీ అయిన మొక్కలను విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటించటంతోపాటు, వనాల అభివృద్ధి దిశగా కృషి చేయాల్సి ఉంది. ఇక్కడ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గతం నుంచి జామాయిల్ తదితర మొక్కలతో వనాన్ని అభివృద్ధి చేశారు. నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి, ఆహ్లాదకర వాతావరణం ఏర్పడగా, కలప చోరుల కళ్లు ఈ వనంపై పడ్డాయి. అటవీశాఖ ఈ వనం వైపు కన్నెత్తి చూడకపోవటంతోపాటు, కనీస పర్యవేక్షణ లేకపోవటం వారికి వరంగా మారింది. ఇప్పటికే పలు వృక్షాలు నరికివేతకు గురయ్యాయి. నరికిన వృక్షాలను ఎవరు నరికారనే విషయాన్ని విచారించి, పోలీసులకు ఫిర్యాదు చేయవలసి ఉన్నా, ఆ దిశగా జరగలేదు. అటవీశాఖలో కొందరు క్రిందిస్థాయి సిబ్బంది కలప చోరులకు మద్ధతుగా నిలవటమే ఇందుకు కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు సదరు వనంలో పెరిగిన వృక్షసంపదను పరిశీలించి, మిగిలిన చెట్లు చోరుల పాలు కాకుండా కాపాడాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మనబడి-మనభవిష్యత్ ఫేజ్2 నందు పాఠశాల లో అసంపూర్తిగా నిలిచిన పనులకు రివాల్వింగ్ ఫండ్ విడుదల చేసి పూర్తి చేయాలని జిల్లా ప్రధానోపాధ్యాయులు సంఘ అధ్యక్షులు వైఎస్ఎన్ ప్రసాద్ కోరారు. ఆదివారం తాడంకి ఉన్నత పాఠశాల లో జిల్లా ప్రధానోపాధ్యాయులు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను ప్రభుత్వం చెల్లించినందుకు కృతజ్ఞతలని ప్రస్తుతం కస్టర్ విద్యావిధానం లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఒక సిఆర్ఎంటి ని డిజిటల్ అసిస్టెంట్ ని నాన్ టీచింగ్ స్టాఫ్ నుంచి ఇవ్వాలని, ఎమ్మీఓ2 లకు పరస్పర బదిలీ లకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘ గౌరవాధ్యక్షులు కె.ఎస్.జగదీశ్వర రావు ప్రధాన కార్యదర్శి కె.విజయ్ ఉయ్యూరు డివిజన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ కార్యదర్శి బి.శ్రీనివాసరావు ఎన్.కనకదుర్గ జి.పద్మావతి ఎన్.సలోమి తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో భారీవర్షం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. ఉదయం 8గంటల నుంచి సుమారు గంటపాటు కురిసిన వర్షంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా విస్సన్నపేట మండలపరిషత్తు, రెవిన్యూ తదితర పలు కార్యాలయాలు కొనసాగుతున్న ప్రాంగణమంతా నీటి మునిగింది. ఈ ప్రాంగణంలోని 108 కార్యాలయం నుంచి వాహనాన్ని బయటకు తెచ్చేందుకు సిబ్బంది అవస్థలు ఎదుర్కొన్నారు. ఇదే సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాన్ని అధికారులు పట్టుకుని కార్యాలయానికి తరలించగా, కార్యాలయ ప్రాంగణంలోనే కూరుకుపోయింది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటంతో వర్షం కురిసిన ప్రతి సందర్భంలో మండల కార్యాలయాలను, పలు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తుతున్నట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఆరు మాసాల క్రితం స్థానిక శాసనసభ్యుడు కొద్దిరోజుల్లో ప్రధాన రహదారిపై డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దుతానంటూ పత్రికాముఖంగా ప్రకటనలిచ్చినా, ఆచరణకు నోచుకోలేదు. ఇప్పటికైనా, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను గాడిన పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మినుము కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినుము కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. ఆదివారం అవనిగడ్డ మండలం మోదుమూడి రైతు సేవా కేంద్రంలో నాఫెడ్, మార్క్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మినుముల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, ఏఓ వజ్రగిరి సౌరమ్మ, టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జునరావు, బచ్చు వెంకట నారాయణ, డీసీ వైస్ ప్రెసిడెంట్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నాయకులు బచ్చు శ్రీహరి, వీఏ నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సబిత, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

విశాలాంధ్ర-అవనిగడ్డ: రోడ్డు మరమ్మతులు కారణంగా రహదారిని పూర్తిగా తొలగించి సుమారుగా 30రోజులు గడుస్తున్నా కూడా ఇంకా పూర్తి స్థాయిలో పనులు ప్రారంభం కాలేదు.. నత్తనడకన కూడా పనులు చెయ్యడం లేదని ఈ మరమ్మతులు చేసేవాళ్ళని అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అనుకోకుండా వాతావరణంలో మార్పులు వచ్చి ఈరోజు పడిన వర్షానికి కల్వర్టు మీద వేసిన స్లాబ్ కాస్త మట్టి రోడ్డు అవతారం ఎత్తింది.. కల్వర్టు నిర్మాణం చేసిన తర్వాత దానిమీద రబ్బీస్ పోసే వాళ్ళు ఒక్కప్పుడు కానీ ఎక్కువ కాలం మన్నికగా ఉండటం కోసం మట్టిని తొలారని వెంటనే రోడ్డు వేయాలని కోరుతున్నారు.

నేడు చినముత్తేవిలో కృష్ణ 'చిల్డ్రన్స్ క్లబ్'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో సోమవారం సమ్మర్ క్యాంపు గా కృష్ణచిల్డ్రన్స్ క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ పేర్కొంది. ఈ క్యాంపులో డాన్స్, జానపదం, కారమ్స్, మ్యాజిక్, కథలు, స్క్రిప్ట్,చెస్, కోలాటం, ప్లే విత్ డిజిట్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రావూరి అజయ్ భవన్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ తరగతులకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం 94 94 34 62 49 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

తడిసిన ధాన్యం పరిశీలన

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో ఆదివారం అకాల వర్షం కురవడం వల్ల కంచికచర్ల మండలం లోని ఎస్ అమరవరం, వేములపల్లి గ్రామాలలో ధాన్యం కల్లాలను డిప్యూటీ తహసిల్దార్ వేమూరి మానస పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, వీఆర్వో రైతులు పాల్గొన్నారు.

మోదుమూడి పాఠశాలకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: మోదుమూడి పాఠశాలకు పూర్వ వైభవం రావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. ఆదివారం అవనిగడ్డ మండలం మోదుమూడిలో ఎంపీయూపీ స్కూల్ శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనంతామాత్యుడు జన్మించిన ఈ గ్రామానికి ప్రాచీన చరిత్ర ఉందన్నారు. వందేళ్ల చరిత్ర కలిగి ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఉన్న ఈ పాఠశాలలో మళ్ళీ విద్యార్థుల సంఖ్య పెంచి పూర్వ వైభవం తేవాల్సిన బాధ్యత గ్రామ పెద్దలపై, పూర్వ విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నిర్మించిన శతాబ్ది స్తూపాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చు బేబీ, ఎంపీటీసీ కటికల వసంత్, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు మల్లికార్జున రావు, ఏపీ భవన్ విశ్రాంత సమాచార పౌర సంబంధాల ప్రత్యేక అధికారి కంచర్ల జయరావు, సనకా వెంకట్ నాథ్ ప్రసాద్, హెచ్ఎం బచ్చు అమర్ నాథ్, ఎస్ఎంసీ చైర్మన్ గాజుల ద్వారకి, విశ్రాంత హెచ్ఎం బచ్చు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు బచ్చు సుబ్రహ్మణ్యేశ్వరరావు, పూర్వపు ఉపాధ్యాయులు సనకా వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వరరావు, రేపల్లె వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుడిసేవ విష్ణు ప్రసాద్, మార్క్ ఫెడ్ ఎండీ బచ్చు ఆదినారాయణ, డీ.ఆర్.డీ.ఓ శాస్త్రవేత్త బచ్చు వెంకట సుబ్రహ్మణ్యం, జిల్లా కోర్టు న్యాయవాది శిర్విశెట్టి నగధరనాథ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : ఏపీటీఎఫ్ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన నిర్వహించే నిరసనకు మొవ్వ తహశీల్దార్, పోలీసుస్టేషన్‌లో అనుమతి కోరినట్లు ఏపీడిఎఫ్ జిల్లా, మండల నాయకులు ప్రకటించారు. జిల్లాకార్యదర్శి ఆలూరి సురేష్. మండల శాఖప్రధాన కార్యదర్శులు బిమాణిక్యాలరావు (మొవ్వ) పి.దుర్గాప్రసాద్, (చల్లపల్లి),టీచర్స్ సొసైటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, మొవ్వ మండల ఉపాధ్యక్షులు యల్. శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇ.వి.రామారావులు పాల్గొన్నారు.

బొప్పన 101వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : భాగ్యనగర్ ఖాదీబాండర్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్త, సాహిత్య ప్రియులు కీర్తిశేషులు బొప్పన ఆంజనేయులు 101వ జయంతి వేడుకలు మొవ్వలో కళా విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు ఆధ్వర్యంలో మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్,యువకళావాహిని అధ్యక్షులు డాక్టర్ లంకలక్ష్మీనారాయణ, మిర్చి యార్డ్ పూర్వపు అధ్యక్షులు మన్నవ సుబ్బారావు, సినీనిర్మాతఅట్లూరి నారాయణ రావు, పరగానికళాపరిషత్ అధ్యక్షులుపోపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కార్పొరేషన్ పరిధిలో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఉండవల్లిలో గ్రామ తెలుగు యువత అధ్యక్షులు ధీకొళ్ళు చైతన్య రేకుల షెడ్డు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. భారీ గాలివానకు ఇంటిపైన రేకుల కప్పు మొత్తం గాలికి ఎగిరిపోవడంతో ఇల్లు పూర్తిగా దెబ్బతింది. అలాగే మోజెస్‌కు చెందిన పశువుల పాక పూర్తిగా ధ్వంసం అయింది. విషయం తెలుసుకున్న తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ నారా లోకేష్ ఆదేశాల మేరకు వారి కుటుంబాలను పరామర్శించి సహాయక చర్యలు చేపట్టి ధీకొళ్ళు చైతన్య కుటుంబానికి రూ.15 వేలు, అలాగే మోజస్ కుటుంబానికి రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. టీడీపీ నాయకులు దోప్పలపూడి జ్యోతి బస్, రాయపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాలక్షేప మండపానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో వేంచేసి యున్న శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో పురాణ కాలక్షేప మండపం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శకుడు దాసరి గొప్ప దార్శనికుడు

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు దర్శకుల దినోత్సవం వేడుకలు మా-ఏపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. అదేవిధంగా దాసరి నారాయణరావు జయంతి వేడుకలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ దర్శకరత్న దాసరి నారాయణరావు గొప్ప దార్శనికుడని, డైలాగులు రాయడంలో చేయి తిరిగిన రచయిత అని కొనియాడారు. దాసరి దర్శకత్వంలో వచ్చిన కొన్ని సినిమాలు సంవత్సర కాలం థియేటర్లలో ప్రదర్శనకు నోచుకోవడం తెలుగు ప్రజలకు గర్వకారణం అన్నారు. ప్రేమాభిషేకం, మేఘసందేశం, సినిమాలు తెలుగు సినిమా బ్రతికున్నంత కాలం చెక్కు చెదరని జ్ఞాపకంగా ఉంటాయన్నారు. 150 సినిమాలకు పైగా దర్శకత్వం వహించి గిన్నీస్‌బుక్‌లో స్థానం సంపాదించి దర్శకత్వ శాఖను ఎవరెస్ట్‌పై ఎక్కించారన్నారు. దాసరి జయంతి సందర్భంగా 9మంది టాలీవుడ్ దర్శకులను దాసరి స్మారక అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో నటుడు మిలటరీ ప్రసాద్, సాధనాల గురవయ్య, షేక్ మస్తాన్‌వలి, బసవరత్న, సురేష్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో కార్మికుల సంక్షేమం కరువు

విశాలాంధ్ర-మాచర్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికుల సంక్షేమం కరువైందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఈ నెల 20న తలపెట్టే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు ప్రోత్సాహం ప్రశంసనీయం: శ్రీధర్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతిభావంతులైన విద్యార్థులను సత్య సెక్యూరిటీ, ఇన్వెస్టిగేషన్ సంస్థ ప్రోత్సహించడం ప్రశంసనీయమని సీనియర్ ఐఏఎస్ అధికారి, పొగాకు బోర్డు మాజీ ఈడీ అద్దంకి శ్రీధర్ బాబు కొనియాడారు. సత్య సెక్యూరిటీలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లల్లో పది, ఇంటర్ తరగతుల్లో ప్రతిభ కనపరిచిన 20 విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక బృందావన గార్డెన్స్‌లో ఉన్న సంస్థ కార్యాలయంలో ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంస్థ ఎండీ కాళహస్తి సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యంలోనే తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. దానికి అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే సేవ, స్నేహ భావాలను అలవర చుకోవాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నేడు ఆధునికంగా లభిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. ఆడిటర్ భార్గవి మాట్లాడుతూ ప్రతిభావంతులకు పేదరికం అడ్డు కాదన్నారు. రైల్వే శాఖ ఉన్నతాధికారి మోహన్ కృష్ణ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను పెంచుకోవాలన్నారు. సంస్థ ఎండి కాళ హస్తి సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి తమ సంస్థ ప్రాధాన్యత ఇస్తోం దని, భవిష్యత్‌లో మరింత మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అండగా నిలుస్తా మని అన్నారు. కార్యక్రమంలో ఎరిస్ కంపెనీ జిల్లా అధినేత రత్తయ్య, విశ్రాంత లెక్చరర్ జీవీ రాయుడు, సత్య సెక్యూరిటీస్ మేనేజర్ సత్యసాయి, ఎగ్జిక్యూటివ్ లిడియా, విశ్రాంత డిఎస్పీలు సుబ్బారెడ్డి, భగీరథ బాబు, కెవి నారాయణ, కార్పొరేటర్ సిటీ బస్సు బాబు, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, రామినేని సుబ్బారావులు పాల్గొన్నారు.

వారాహి మోటార్స్ ప్రారంభం

విశాలాంధ్ర-పెదకాకాని : రైతులకు అందుబాటు ధరలో నాణ్యమైన ట్రాక్టర్లు అందించే లక్ష్యంతో వారాహి మోటార్స్ ప్రారంభించామని పార్ట్‌నర్స్ కొంగర అభిలాష్ చౌదరి, పర్చూరి కమలేంద్ర బాబు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఆటోనగర్‌లో వారాహి మోటార్స్ వారు ఐచర్ ట్రాక్టర్ షోరూంను ఆ సంస్థకు చెందిన ఏపీ అసోసియేట్ జనరల్ ప్రెసిడెంట్ సోమశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమేష్ నాయుడు మాట్లాడుతూ ఐచర్ దేశంలోనే మొదటి ట్రాక్టర్ సంస్థ అని నేటికీ 20 లక్షల ట్రాక్టర్లు వివిధ రంగాలలో ప్రజలకు ఉపయోగపడు తున్నాయని అన్నారు. ఈ ట్రాక్టర్స్ వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని, రాజధాని నిర్మాణంలో కూడా ట్రాక్టర్లను అన్ని విధాలుగా ఉపయోగించు కోవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అరవై తొమ్మిది బ్రాంచ్‌లు ఉన్నాయని రిపేరు వస్తే మొబైల్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు: శ్యామల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఎన్టీఆర్ స్టేడియం నందు 'ప్రపంచ నవ్వుల దినోత్సవ' వేడుకలు లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. హోహో అని నవ్వి గట్టిగా నవ్వితే ఇన్నర్ హ్యాపీనెస్ వస్తుందని సైన్స్ ప్రకారం రుజువైందని, నవ్వటం వలన బీపీ, షుగర్, మానసిక ఆందోళనలు తొలగిపోతాయని షేక్ లాల్ వజీర్ పేర్కొన్నారు. అందరూ నవ్వుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నవ్వడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తూ మన చుట్టుపక్కల వారితో స్నేహ సంబంధాలు మెరుగై మనకు మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ దివ్యదీప్తి శ్యామల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యదీప్తి కంటిలోని నీటి కాసుల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. కంటి విషయంలో నిర్లక్ష్యంగా ఉండటం తగదని హెచ్చరించారు. చిన్న సమస్య అని నిర్లక్ష్యం చేస్తే అసలికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాఫింగ్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో గాలివాన బీభత్సం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆదివారం ఉదయం ఉరుములు మెరుపులు, పిడుగులతో పాటు వచ్చిన పెను గాలి వాన పట్టణంలో బీభత్సం సృష్టించింది. పోలకంపాడులో పేదల ఇల్లు పైకప్పు లేచిపోయాయి. పోతురాజు స్వామి గుడి దగ్గర షేక్ సుభాని ఇంటి రేకులు పగిలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అధికారులు వెంటనే సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. రన్నింగ్ రూమ్ సెంటర్, ముగ్గురోడ్డు, పోలకంపాడు, కొత్తూరు పెద్ద ప్రాంతంలో పెద్ద ఎత్తున రోడ్డు పక్కన ఉన్నచెట్లు నేలకొరిగాయి. బోటు యార్డు దగ్గర పేదల ఇంటి ముందుకు మురుగునీరు వచ్చి చేరింది. ప్రజలు రోడ్డు మీదకు రావాలంటే ఇక్కడ మోకాళ్ళు లోతు నీళ్లలో నడవవలసి వచ్చింది. బైపాస్ పెట్రోల్ బంకు దగ్గర గల తాడేపల్లి అండర్ పాస్ వర్షాపు నీటితో నిండిపోయింది. వాహనాల రాకపోకలకు కొద్దిసేపు ఇబ్బంది కలిగింది. ఇక అపార్ట్మెంట్ ఆవాసాల దగ్గర మురుగు పెద్ద ఎత్తున నిలిచిపోయింది. దీనికి వర్షపు నీరు కూడా తోడవడంతో డ్రైనేజీ పొంగిపొర్లి రోడ్డు మీద పాదసారులు నడవడానికి ఇబ్బందిపడ్డారు. గంటపాటు పెను గాలులు, వర్షంతో తాడేపల్లి అతలాకుతలమైంది.

భగీరథ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : సగరుల ఆరాధ్యదైవమైన భగీరథుడి జయంతిని ఆదివారం తాడేపల్లి పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ సీపీఎం కార్యాలయం వెనుక శివాలయంలో భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సగరులు భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సగరుల నాయకులు మాట్లాడుతూ భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం ఉండవల్లి సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సగర నాయకులు కంభం సాయిచంద్, కటారి తిరుపతిరావు, పిన్నబోలు నాగరాజు, ధూపాటి వాసు, నక్క వెంకటసుబ్బారావు, గార్లపాటి దుర్గారావు, గండికోట సోమరాజు, కటారి హరిబాబు, వెంకటేశ్వరరావు, మునలయ్య, వెంకటకృష్ణ, గోపి, సుధీర్, నరసింహ, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భారతి మహోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్రీ మహ కామేశ్వరి ధర్మ పరిపాలన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అరండల్ పేటలో కొలువైయున్న శ్రీ శృంగేరి శ్రీ విరుపాక్ష శ్రీ పీఠములో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ భారతి మహోత్సవాలు అశేష భక్తజనుల సమక్షంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. శిష్యులకు తీర్థ ప్రసాద అనంతరం అన్న ప్రసాదం వితరణ గావించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతాప భారతి అమ్మవారి ప్రతిష్టా దివసము పట్టాభిషేక సంకల్పము, పట్టాభిషేకము జరిపారు. శ్రీ కళ్యాణానంద భారతి మహంతాచార్య మహాస్వామి వారి జయంతి కార్యక్రమం సోమవారం జరుగుతుంది. హిందూ కళాశాల అధ్యక్షులు ఎస్వీఎస్ సోమయాజి ఆశీఃపూర్వక అక్షరాంజలి జ్ఞాపికను గంభీరానంద భారతి స్వామీజీ ద్వారా పట్టాభిక్షితులైన పర శివానంద భారతి స్వామి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్లు జి.శివరామకృష్ణ ప్రసాద్, పరమహంస, హైకోర్టు న్యాయవాది కృష్ణ ప్రసాద్, నగర వైదిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... రైతుల్లో కలవరం

విశాలాంధ్ర-తుళ్లూరు : అకాల వర్షంతో తుళ్ళూరు మండలంలోని రైతులు ఆందోళనకు గురయ్యారు. మండలంలోని 21 గ్రామాల్లో కేవలం 3 గ్రామాల్లోనే సాగు కొనసాగుతోంది. పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురం గ్రామాల్లో మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. లాండ్ పూలింగ్‌లో భూములు ఇవ్వని రైతులు కూడా పంటలు పండిస్తున్నారు. వర్షం కారణంగా రాయపూడి, లింగాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డుపై ఆరబెట్టిన మొక్కజొన్నపై టార్పాలిన్‌తో కప్పి సంరక్షణ చర్యలు చేపట్టారు.

జీపీఆర్ఎస్ సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర-పొన్నూరు : మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో సమస్యలపై ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈత శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఈత శిక్షణ శిబిరం లైలా గంగరాజు నగర్, అమరావతి కరకట్ట రోడ్డులో గల శ్రీ గోకరాజు గంగరాజు గెస్ట్ హౌస్ స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం అసోసియేషన్ లైఫ్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గత 17 సంవత్సరములుగా పిల్లలకు ప్రతీ ఏటా ఈతలో శిక్షణ ఇవ్వటము ఏంతో సంతోషంగా ఉందని చెప్పారు. ప్రతీఒక్కరు చిన్న వయసు నుంచే ఈత నేర్చు కున్నట్లయితే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని వివరించారు. కార్యదర్శి వైవీ రమేష్ కుమార్, కోశాధికారి కేవీ రామయ్య, కన్వీనర్ చల్లారి జోజిబాబు, ఉపాధ్యక్షులు గోపాళం సాంబశివరావు, సహాయ కార్యదర్శులు అమ్మిరెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వాలి

విశాలాంధ్ర-అమరావతి: వేసవిలో ఊరు వదలి వెళ్లే వారు పోలీసు శాఖ ఆధ్వర్యంలోని లాక్డ్ హౌస్ మానిట రింగ్ సిస్టంను సద్వినియోగం చేసుకోవాలని అమరావతి సి.ఐ. అచ్చయ్య చెప్పారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ గ్రామాలలో వేసవిలో జరిగే అధిక దొంగ తనాలను దృష్టిలో పెట్టుకొని, పాఠశాల సెలవులు దృష్ట్యా దూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు తమ ఇళ్లలో ఎలాంటి విలువైన వస్తువులు ఉంచకుండా వారితో పాటు తీసుకుని వెళ్లలని సూచించారు. బంగారం విలు వైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాల న్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ముందు ఆయా గ్రామంలో గల మహిళా పోలీసులకు గానీ అమరావతి పోలీస్ స్టేషన్లో గాని సమాచారం అందజేస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను ఏర్పాటు నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

టీడీపీ బూత్ కమిటీల ఎన్నిక

విశాలాంధ్ర - విను కొండ : టీడీపీ జాతీ య అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ చీప్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు యూనిట్ ఇన్చార్జి రియల్ ఎస్టేట్ జానీ ఆధ్వర్యంలో వినుకొండ పట్టణం లోని 15, 20 వార్డుల పార్టీ కమిటీలు వేశారు. 15 వార్డు ప్రెసిడెంట్గా షేక్ కారుమంచి మీరావలి బూత్ కన్వీనర్గా పారెళ్ల విజయ్లను ఎన్నుకోగా 20 వార్డు ప్రెసిడెంట్గా ముప్పూరి రాములు, బూత్ కన్వీనర్గా బొంకూరి కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పత్తి పూర్ణ చంద్రరావు, 20వ వార్డు కౌన్సిలర్ నంది నరసింహా రావు, కాలంగి శ్రీనివాసరావు, పారెళ్ల సుబ్రహ్మణ్యం, బొంకూరి రోశయ్య, బత్తుల వెంకట్రావు, బాండ్ టైలర్, మహిళా నాయకురాలు ముప్పూరి చౌడమ్మ, లక్ష్మీ సామ్రాజ్యం, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - దాచే పల్లి : వేసవి దాహా ర్తిని తీర్చేందుకు కొట్ల బజారులో తాజాగా చలివేం ద్రాన్ని ప్రారంభించారు. ఆతుకూరి బుచ్చేశ్వరరావు దుకాణం వద్ద పల్నాడు జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పెట్టిన ఈ చలివేంద్రం ఖర్చు రోజూ రూ.500 అవుతోంది. ప్రతి రోజూ ఒకరు చొప్పున ఈ ఖర్చును భరిస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘీయులు, వ్యాపార వర్గీయులు పాల్గొన్నారు.

దొరికిన సూట్ కేసు పోలీసులకు అప్పగింత

విశాలాంధ్ర-దాచేపల్లి : తంగెడ వైపు నుంచి ఆదివారం దాచేపల్లి వస్తున్న ఓ కారు పై నుంచి సూట్ కేసు కింద పడింది. అదే మార్గంలో నారాయణపురంలోని మస్సూర్షాపేటకు చెందిన సయ్యద్ మహబూబ్ సుభానీ పిన్నెల్లి నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. కారు పై నుంచి కింద పడిన ఆ సూట్ కేసును సుభానీ గుర్తించి దాన్ని తీసుకొని ఆ కారులో వారికి అప్పగించా లని ప్రయత్నించాడు. అయితే ఆ కారు స్పీడ్గా వెళ్లడంతో సాధ్యం కాలేదు. వెంటనే దాచేపల్లి స్టేషన్కు వెళ్ళి ఆ సూట్ కేసును పోలీసులకు అప్పగించాడు

నేడు తాడికొండలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.సమతా వాణి ఆదివారం తెలిపారు. వికలాంగులు, వృద్ధులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

నేడు 'పెనుగొండ'కు అభినందన సభ

విశాలాంధ్ర - వినుకొండ : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (2024) గ్రహీత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు, న్యాయవాది పెనుగొండ లక్ష్మీ నారాయణకు విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో సోమవారం అభినం దన సభ ఏర్పాటు చేయనునట్లు ఆ సంఘ సభ్యులు సీనియర్ న్యాయవాదులు పి.జె. లూకా, సి.హెచ్. ఎన్.ఎల్.మూర్తి వెల్లడించారు. పట్టణంలోని కోర్ట్ ఆవరణ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ వివరాలు వెల్లడించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ 1954 అక్టోబర్ 24న గోవిందరెడ్డి లింగమ్మకు రెండవ సంతానంగా వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం, చెర్వుకొమ్ముపాలెంలో జన్మించారని తెలిపారు. మన ప్రాంతానికి చెందిన ఆయనకు సాహిత్య రంగంలో చేసిన సేవకు 'దీపిక' అనే వ్యాస సంపుటికి ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించటం వినుకొండ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. జాషువా, పులుపుల వెంకట శివయ్యకి సాహిత్య వారసుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారని అలాంటి లక్ష్మీ నారాయణను సత్క రించుకోవటం మన అందరి బాధ్యత అన్నారు. రేపటిలోకి, నూరెళ్ళ పులుపుల, దీపిక, విశేష, అనేక, గుంటూరు జిల్లా సాహిత్య చరిత్రలో పెనుగొండ లక్ష్మీ నారాయణ బహుళ ప్రాచుర్యం పొందారు. 1964లో ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అవార్డును తొలితరం మహాకవి గుఱ్ఱం జాషువా అందుకున్నారని, అనంతరం అదే అవార్డు పొంది 2024లో ఆ ఘనతను పొందారని కొనియాడారు. అంతటి సాహిత్య కృషీవలుడు 'పెనుగొండ'కు సోమవారం సాయంత్రం 5 గంటలకు మునిసిపల్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలోని జాషువా కళా ప్రాంగణంలో అభినందన సభ ఏర్పాటు చేశారని, కార్యక్రమానికి అసెంబ్లీ చీఫ్ విప్, శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు ముఖ్య అతిధిగా, జీడీసీసీ బ్యాంకు చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ దస్తగిరి, అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివ ప్రసాద్, సీనియర్ న్యాయవాది చేరుకూరి సత్యనారాయణ విశిష్ట అతిథులుగా పాల్గొనే ఈ సభలో వినుకొండ నియోజకవర్గంలోని సాహిత్యాభిమా నులు, కవులు, కళాకారులు, రచయితలు, న్యాయవా దులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, మేధావులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో విద్యా వంతుల వేదిక సభ్యులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పోలీసుల సన్మానం

విశాలాంధ్ర-నరసరావుపేట: పది ఫలి తాలలో ఉత్తమ మార్కులు సాధించిన పట్టణంలోని వరవకట్టకు చెందిన ముగ్గురు విద్యార్థులను నరసరావుపేట ఒకటవ పట్టణ సీఐ ఎమ్.విజయ్ చరణ్, ఎస్సై వంశీకృష్ణ వారి గృహాలకు వెళ్లి అభినందించి అందరి మన్ననలు పొందారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలిసింగ్ను నిర్వహించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశించగా ఒకటవ పట్టణ పోలీసులు ఫ్రెండ్లీ పోలి సింగ్కు నిర్వచనాన్ని ఇలా తెలియజేశా రు. వరవకట్టకు చెందిన షేక్ హాజీరా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 574 మార్కులు, మొహమ్మద్ సనా తయ్యబా 558 మార్కులు, షేక్ హనీఫ్ 539 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వారు ఆదివారం వరవకట్టలోని ముగ్గురు విద్యార్థుల నివాసాలకు వెళ్లారు. తల్లి దండ్రుల సమక్షంలో శాలువ కప్పి ఘనంగా సన్మానం చేసి పుస్తకాలు పెన్నులను బహుకరించి అభినందించారు.

విద్యార్థుల ప్రతిభా పాఠవాలు

విశాలాంధ్ర - దాచేపల్లి : రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు గాను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఐదో తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల పరీక్షలు రాసిన ఫలితాలు తాజాగా వచ్చిన విషయం విదితమే. దాచేపల్లి ఆదర్శ పాఠశాలకు సంబంధించి 246 మంది రాయగా వారిలో 210 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 100 మందికే సీట్లు లభిస్తాయి. అందులో ప్రతిభతో పాటు రిజర్వేషన్ దామాషాలో ఎంపిక చేస్తారు. మాదినపాడు రామ్ నగర్, నడికూడి, దాచేపల్లి ప్రధానం, ఎస్సీ కాలనీలోని ప్రాధమిక పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. వారిలో కార్తీకకు 89 మార్కులు, నందితారెడ్డికి 86, స్వర్ణ ప్రియకు 83, తస్వీర్ కు 78, హరిశంకర్, నిత్యావల్లికి 77, గోళ్ళ రిషితకు 75, జయదేవ్, కుసుమ, అభిరాంకృష్ణకు 71, వెంకట శ్రీధర్ కు 70, షేక్ హాజీరా షాజాహాన్ కు 66, అఖిల్, సనకు 62, . భువనలక్ష్మీ కి 61, చైత్రకు 60 చొప్పున మార్కులు వచ్చాయి. మిగతా విద్యార్థులు కూడా పోటా పోటీ ఫలితాలు సాధించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-రెంటచిం తల: మండల పరిధి లోని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆదివారం 2000-04 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదివిన పాఠశాల తరగతి గదులను, పరిసరాలను చూసి భావోద్వేగా నికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను వారు ఆహ్వానించి ఘనంగా సన్మానించడంతో పాటు పాఠ శాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థిని, విద్యా ర్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకుని ఫొటోలు తీసి మధుర స్మృతులతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈశ్వర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-నరసరావుపేట: ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, గుంటూరు వారితో నుదురుపాడు గ్రామంలో ఆదివారం ఉచిత కంటి, ఈ.ఎన్.టి వైద్య శిభిరం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సర్పంచ్ గొట్టం చౌడయ్య, ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ జి.శ్రీనివాస రావు, ఈశ్వర్ కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, ప్రముఖ ఈఎన్టి వైద్య నిపుణులు డాక్టర్ షేక్ వశీం మీరా, శంకర కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ షఫాలి, డాక్టర్ శృతి, ఆడియాలజిస్ట్ డా. ఆదిత్య, కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వర రావు పాల్గొన్నారు. ఈ మెగా శిబిరంలో మొత్తం 527 మందికి కంటి పరీక్షలు జరగ్గా 184 మంది కంటి శస్త్ర చికిత్సకు అర్హులుగా ఎంపిక చేసి, వీరిని శంకరు కంటి ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈఎన్టి సమస్యల నిమిత్తం 237 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలోఎన్.ఎస్.ఎస్ పి ఓ హెచ్ గంగాధర్, నుదురుపాడు గ్రామ టీడీపీ నాయకులు గుర్రాల శివయ్య, కోసన నాగరాజు, వేల్పూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నీలంపాటి అమ్మవారి కల్యాణం

విశాలాంధ్ర-దాచేపల్లి : ముత్యాలంపాడులోని నీలంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి కల్యాణం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఊరి ప్రజలు, మహిళలు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు తాజాగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. నీలంపాటి అమ్మవారి ఆలయ ధర్మకర్త, స్థల దాత పాశం శివారెడ్డి తదితరులు పర్యవేక్షించారు. నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం 13వ వార్డు కౌన్సిలరు భర్త వందనపు వెంకట్రామయ్య ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు ఆయన్ను పరా మర్శించారు. ఆయన వెంట వైసీపీ శ్రేణులు ఉన్నారు.

ప్రతిష్ఠా మహోత్సవాల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుం జాల: ఎమ్మెల్యే యరపతినేని శ్రీని వాసరావు ఆది వారం విస్తృత పర్య టన చేపట్టారు. మండలంలోని గంగవరం గ్రామంలో జరిగిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం ప్రతిష్ట మహో త్సవాలలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, దీవెనలు అందుకున్నారు. ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా చివరి రోజు జరిగిన పూర్ణాహుతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొనగా పురోహితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయం ప్రతిష్టలు జరుపుకోవడం చాలా సంతోషం అని, అందరూ బాగుండాలని భగవంతుని ఆశీస్సులు కోరుకుంటారని తెలిపారు. దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా 1 లక్ష 50 వేల రూపాయలు విరాళం అందించారు. ముందుగా గ్రామం చేరుకున్న ఎమ్మెల్యే యరపతినేనికి దేవాలయం కమిటీ, కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికి ముత్యాలమ్మ అమ్మవారి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం గురజాలలోని పల్నాడు కన్వెన్షన్ హల్ (ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్)లో జరిగిన కన్నెగంటి వారి వివాహ విందులో పాల్గొని నూతన దంపతులను యరపతినేని ఆశీర్వదించారు. స్థానిక గుంటూరు రోడ్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర బీసీ, ఈ డబ్ల్యూఎస్ కార్పొరేషన్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ ఉచిత శిక్షణను ఎమ్మెల్యే యరపతినేని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, గంగవరం గ్రామ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షికి కలెక్టర్ నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్సీ సమావేశ మందిరంలో ఆదివారం భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శైలజ, జిల్లా బీసీ సంక్షేమం అండ్ సాధికారత అధికారి కె.మయూరి, జిల్లాలోని సగర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో పనులు నిలిపివేత

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని పరిధిలోని తుళ్ళూరు మండలంలో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో 40 నిమిషాల పాటు కురిసిన వర్షంతో రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. శాఖమూరు వద్ద రిజర్వాయర్ మట్టి తవ్వకాలు, వెలగపూడి వద్ద కొండవీటి వాగు ఆధునీకరణ పనులు నిలిచిపోయాయి. కొన్ని రోడ్లపైకి వర్షపు నీరు చేరింది. విద్యుత్ సరఫరా కూడా అంతరాయం ఏర్పడగా, మధ్యాహ్నం 2 గంటలకి పునరుద్ధరించారు.

15 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర పెదకూరపాడు: లగడపాడ గ్రామంలో అనధికారి కంగా నిల్వ ఉన్న పదిహేను రేషన్ బ్యాగులను పెదకూరపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ గిరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం లగడపాడు గ్రామంలో రసూల్ అనే వ్యక్తి అనధికారికంగా 15 రేషన్ బ్యాగులు నిల్వ ఉంచారని స్థానికుల సమాచారంతో దాడులు నిర్వహించి సంబంధిత రేషను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. సివిల్ సప్లై డిటి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు స్వాధీన పరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హైవేపై కంటైనర్ లారీ బీభత్సం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో 16వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో భారీ కంటైనర్ తో పాటు రోడ్డు సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యాయి. మధ్యాహ్న సమయంలో ట్రాఫిక్ తక్కువగా వున్నందున పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం వలన వేగంగా వెళుతున్న లారీ హైవే సెంట్రల్ డివైడర్ ఎక్కి సీసీ కెమెరాలు అమర్చిన గట్టి ఇనుప స్తంభాన్ని ఢీకొన్నది. వాహనం ముందుభాగంతో పాటు సీసీ కెమెరాలైతే ధ్వంసం అయ్యాయి. చెన్నై వైపునుండి గుంటూరు వైపు వెళుతున్న ఈ వాహన ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, రోడ్డుపై అడ్డంగా పడిన ఇనుప స్తంభాలను తొలగించారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాక పోవడంతో పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్ శనివారం రాత్రి జరిగింది. ముఖ్య అతిథిగా మైనింగ్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ అంటే ఒక సక్సెస్‌కు చిరునామా అన్నారు. యూనివర్సిటీలో అడుగు పెట్టిన నాటి నుంచే క్రమశిక్షణ అలవ డుతుందని నేడు ఇక్కడ చదివిన ఆరు వేల మందికి ప్లేస్‌మెంట్ అంటే చిన్న విషయం కాదన్నారు. వంద శాతం ప్లేస్‌మెంట్ సాధించడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం ద్వారా లోకేష్ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నారని స్కిల్ సెన్సెస్‌ను తయారు చేసేలా నూతన విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు వంటి విజనరీ నేత సీఎంగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సెలర్ డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్లేస్‌మెంట్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎన్‌వీబీ ప్రసాద్, నైపుణ్యాభివృద్ధి విభాగం డీన్ డాక్టర్ శ్రీనాథ్, అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, డాక్టర్ సుమన్, డాక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం ఉమామహేశ్వరుని శాంతి కల్యాణం

పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల: గ్రామ దేవత గంగమ్మ తల్లి తిరునాళ్ళలో భాగంగా శ్రీ గంగా సమేత ఉమామ హేశ్వర శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లి జన్మదిన వేడుకల్లో 3వ రోజు ఆదివారం జరిగిన పూజలు, కళ్యాణో త్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొ న్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొక్కెర కొండలు ఎమ్మెల్యేకు పూర్ణకుం భంతో ఘన స్వాగతం పలికారు. పూజారి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక హోమం పూజల్లో ఎమ్మెల్యే పూర్ణా హుతి సమర్పించారు. ఉమా మహేశ్వర శాంతి కళ్యాణ వేడుకల్లో యువనేత యరపతినేని నిఖిల్ పాల్గొ ని గంగమ్మ తల్లి ఆశీర్వాదం అందు కున్నారు. వేడుకలను తిలకించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. మహా అన్నదానంకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించగా పూల బుట్టలు చేతపని మహిళలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిశారు. కార్యక్ర మంలో పట్టణ, మండల తెదేపా అధ్య క్షులు పొందురంగ శ్రీనివాసరావు, గండికోట వెంకటేశ్వర్లు, మార్కెట్యా యార్డు చైర్మన్ తురక వీరాస్వామి, నాయకులు ఎల్.వి.ఆర్, ముప్పాళ్ల సాంబయ్య, కనిగిరి శ్రీనివాసరావు, వడ్డపల్లి సర్వేశ్వరరావు పాల్గొన్నారు. తిరునాళ్లకు ట్రాఫిక్ సమస్య లేకుండా సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీ సులు బందోబస్త్ నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభించిన మేయర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : వేసవిలో చలివేంద్రా లు ఏర్పాటు అభినం దనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. పశ్చిమ నియో జకవర్గం 35వ డివిజన్‌లో జూట్ మిల్లు వద్ద కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ సామాజిక సేవా కార్యక్రమాలు చేయటంలో ముందుంటారని కొనియాడారు. దానిలో భాగంగానే తన డివిజన్లో స్థానిక టీడీపీ నాయకుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. డివిజన్ల వారీగా, స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో నగరంలో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్వర్, శేఖర్, మస్తాన్, జానీ, గోపి, శ్రీకాంత్, షేక్ సుభాని, పోపూరి నరేంద్ర, నజీర్, శ్రీదేవి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి మాతృవియోగం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో కొనకంచివారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పొనుగోటి వెంకటేశ్వర్లు మాతృమూర్తి పొనుగోటి స్వరాజ్యమ్మ (70) ఆదివారం అనారోగ్యం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో టిడిపి విస్తరణకు, గ్రామాభివృద్ధికి ఆమె కుటుంబ సభ్యులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆమె మృతి టిడిపికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మొండితోక రామారావు, మాజీ సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు, టిడిపి నాయకులు గరికపాటి తాతయ్య, పొనుగోటి కోటేశ్వరరావు, పొనుగోటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల తొలగింపు అవాస్తవం: టీడీపీ

విశాలాంధ్ర - వినుకొండ : శావల్యా పురం మండలంలో పెన్షన్ల తొలగింపు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారం అవాస్తమని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టీడీపీ మండల అధ్యక్షులు గుంటూ రు సాంబశివ రావు, విశ్వనాథం ఆదివారం ఖండించారు. పెన్షన్లు తొలగించారంటూ వైసీపీ నాయకులు ఎంపీడీవో కార్యాలయం వద్ద చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమ న్నారు. కొత్తలూరు గ్రామంలో 30 పెన్షన్లు తొలగించారని చెప్పడం పచ్చి అబద్ధమని, 5 వికలాం గుల పెన్షన్లపై విచారణ జరుగుతుం దన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడు స్తున్న నేటికి ఒక్క పెన్షన్ కూడా తొల గించలేదన్నారు. వికలాంగుల పెన్ష న్లలో అనర్హులు ఉన్నారని ప్రభుత్వం చేస్తున్న విచారణలో భాగంగా మండలం మొత్తం 489 పెన్షన్లపై విచారించారని, దానిలో 94 పెన్షన్లను జిజిహెచ్ నుండి వచ్చిన వైద్య అధికా రులు పెండింగ్లో పెట్టి విచారిస్తున్నట్లు తెలిపారు. పేదల పెన్నిధి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పెన్షన్లు తొలగింపు అనేది సహించరన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హులైన అమా యకులకు పార్టీని ఆపాదించి పెన్షన్లు, 18000 చేయూత పథకం తొలగిం చడం లాంటి దుర్మార్గాలకు పాల్ప డింది వైసిపి నాయకులని వారు గుర్తు చేశారు. పెన్షన్లు తొలగింపు ప్రచారం చేయటం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎర్ర మాస్ కోటేశ్వరరావు, గద్దె మస్తాన్ రావు, బోడిపుండి నాగేశ్వరరావు, వెంకట్ నారాయణ, సాదినేని కృష్ణ, పారా చౌదరి, మురళి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దేవస్థానంలో నిర్మాణాలు ప్రారంభం

విశాలాంధ్ర-దుగ్గిరాల: కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహం కాళి అమ్మ వారి దేవస్థానంలో ఆదివారం పలు నిర్మాణాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ధ్వజస్తంభం రాజగోపురం గర్భాలయం నిర్మాణ గోపురం ముఖ మండపం అంతరాలయాలను లోకేష్ ప్రారంభించారు. ఆలయ ఆవరణలో నిర్మించిన వినాయకుడు, కుమారస్వామి ఆలయాలను ప్రారంభిం చారు అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. పట్టు వస్త్రాలు అందజేశారు. తెనాలికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నా క్యాంటీన్స్ నిర్వహణ నిమిత్తం 50 వేలు చెక్కును లోకేష్‌కు అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దేవాభక్తుని రంగప్రసాద్, దేవాదాయశాఖ డిపి శ్రీనివాసరావు, డిఈ శ్రీనివాసరావు ఈవో సునీల్ కుమార్,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, తాహసిల్దార్ ఐ సునీత,ఎంపీపీ షేక్ జబీన్, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్,ఉన్నం ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య,టీడీపి మెంబర్ తమ్మిశెట్టి జానకిదేవి, పార్టీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు,గూడూరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత యోగ శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : గంగానమ్మపేటలోని చుండూరు వారి సత్రం ఆవరణలో ఆదివారం వేసవి సెలవులు సందర్భంగా పిల్లలో వ్యక్తిత్వ వికాసానికి ఆరోగ్యానికి వేసవి యోగా శిక్షణా తరగతులు ప్రారంభించామని కిషోర్ గురూజీ శిష్య బృందం చెప్పారు. దాతలు విక్రమ్ స్వామీజీ వితరణతో పిల్లలకి ఆట వస్తువులు తినుబండాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యానం, ఆటలు వగైరా అంశాలు వారం రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యమే గాక భవిష్య యువత దుర్లక్షణాలు అయిన సుర పానం, స్త్రీల పైన దౌర్జన్యం, అమాయకులను మోసగిం చుట, పరుల సొమ్ము అపహరించుట వంటి వాటికి బానిస కారాదని వేదవాక్యాలు ఆచరించే విధంగా శిక్షణ ఇవ్వడమే చిల్డ్రన్స్ యోగా ముఖ్య ఉద్దేశ్యమని కిషోర్ గురూజీ చెప్పారు. కార్యక్రమంలో తాడికొండ శ్రీనివాస రావు, నాగరాజు, ముంత లక్ష్మి, సూర్యనారాయణ, సుబ్బారావు, రేఖ కోమల, రాంబాబు, మధు, పలువులు యోగా సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఆటో పట్టివేత



విశాలాంధ్ర-పొన్నూరు : చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్ల వారుజామున బ్రాహ్మణకోడూరు అడ్డరోడ్డు వద్ద రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను చేబ్రోలు పోలీసులు పట్టుకున్నారు. ఆటోను స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆటో ఎవరిది, ఎక్కడ నుంచి తరలిస్తున్నారు. అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఆటోలో రేషన్ బియ్యం సుమారు 4 టన్నులు ఉంటుందని అంచనా. పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మంత్రి లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : నగర భగీరథ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ్ బుద్దా రోడ్డులో నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గౌతమ్ బుద్దా రోడ్డులోని శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జై భగీరథ అంటూ స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌లో మేడే వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో 139వ మేడే వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సమితి సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవానాయక్, కమిటీ సభ్యులు మౌలాలి, నక్షత్ర, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 16 పరీక్ష కేంద్రాలలో 4250 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4153 మంది 97.72 శాతం హాజరయ్యారు. 93 మంది గైర్హాజరయ్యారు. నీట్ పరీక్ష జరుగుతున్న నాలుగు కేంద్రాలు ఫిరంగిపురం పీఎంపీ హైస్కూల్, స్తంబాలగరువు ఎస్‌సీఎంపీఎంసీ హైస్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను డీఈఓ సీవీ రేణుక పరిశీలించారు.

ధార్మిక విద్యతో ఇహ, పరలోకాల సాఫల్యం

విశాలాంధ్ర- తాడేపల్లి : ధార్మిక విద్యతో మాత్రమే ఇహ, పరలోకాల సాఫల్యం కలుగుతుందని ఫజీలతుష్షేక్ మన్సురుద్దీన్ అహ్మద్ అన్నారు. నులకపేట సిద్దీఖ్ నగర్ లోని జామియా దారుల్ బిర్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ(మదర్సా) 15వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మన్సురుద్దీన్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్య రెండు రకాలు అని, వాటిలో ఒకటి ప్రాపంచిక విద్య అయితే మరొకటి ధార్మిక విద్య అన్నారు. కేవలం బ్రతుకుతెరువు కోసం ఆర్జించే విద్య స్వర్గ-నరకం గురించి గానీ, ఏకదైవారాధన గురించి గానీ తెలియపర్చదన్నారు. ధార్మిక విద్యను ఆర్జించడం ప్రతి ముస్లిం తప్పనిసరి విధి అని, నేర్చుకున్నవారు శాశ్వత జీవితంలో ప్రవేశపెట్టబడతారన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఖురాన్-హదీస్ పుస్తకాలను అందజేశారు. ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్లా, షాహిద్, ముర్తుజా, ఇల్యాస్, ఫయాజ్ ఆలం పాల్గొన్నారు.

బాధితులకు పెన్షన్లు ఇవ్వకుంటే ధర్నా చేపడతాం: బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : శావల్యాపురం మండలం, పొట్లూరు, కొత్తలూరు, పిచ్చుకలపాలెం, గ్రామాలకు చెందిన అర్హులైన పేదలకు పెన్షన్లు ఇవ్వకుండా నిలిపివేశారని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారులపై ఆగ్రహించారు. ఆదివారం వినుకొండ వైసీపీ కార్యాలయంలో శావల్యాపురం మండలం వైసిపి నేతలతో కలిసి మాట్లాడారు. శావల్యాపురం మండలంలో కొందరు తిరునాళ్ల సందర్భంగా వైసీపీ వర్గానికి చెందిన కొందరు ఎలక్ట్రిక్ ప్రభలు కట్టారన్న అక్కసుతో టిడిపి నేతలు అధికారులను బెదిరించి పై మూడు గ్రామాల అర్హులైన పేదలకు పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుకోవడంతో శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. చివరకు అధికారులు రెండు రోజుల్లో పెన్షన్ ఇస్తామని చెప్పారని, సోమవారం సాయంత్రం లోపల పెన్షన్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ప్రజలు, బాధితులను సమీకరించి వినుకొండ శివయ్య స్తూపం సెంటర్లో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు దాటినప్పటికీ వినుకొండలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. రైతు పండించిన ధాన్యానికి, పత్తికి, మిర్చికి ధర లేదని, ఆర్.బి.కె కేంద్రాల్లో కొనే నాధుడే లేరని, కూటమి ప్రభుత్వం అధికార దాహంతో వైసిపి వర్గీయులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో జరిగే టిడిపి నేతల వికృత చేష్టలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు తెలియదా అని ప్రశ్నించారు. అలాగే సింహాచలంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా గోడ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపించి రెండవ తేదీ గోడ కూలి ఏడుగురు చనిపోయారని ఇది ప్రభుత్వ తప్పిదం అన్నారు. అమరావతిలో సభలో ఒకరిని ఒకరు పొగుడుకోవటంతోనే సరిపోయిందని, ముఖ్యమంత్రి చంద్ర బాబు మరల పెద్ద ఎత్తున భూములు హస్తగతం చేసుకునేందుకు తాపత్ర యం పడుతున్నారని బ్రహ్మనాయుడు విమర్శించారు. వైసిపి అధికార ప్రతినిధి ఎం.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రెడ్ బుక్ పాలన జరుగుతుందని, కేవలం ప్రభలు కట్టినందుకే వైసీపీ వర్గీయుల పేదల పెన్షన్లు ఆపటం అవివేకం అన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వినుకొండ మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో మహిళపై హత్యాచారం జరిపి పది మాసాలు గడుస్తున్న నిందితులను పోలీసులు పట్టుకోలేదన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ మోదీ సభలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ప్రత్యేక హోదా గురించి గానీ మన పెద్దలు ప్రధానికి వివరించలేదన్నారు. సభకు వందల కోట్లు ఖర్చు పెట్టారే గాని సంక్షేమ పథకాలపై మాట్లాడలేదన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలోని పంచాయితీ, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వేసవి సెలవుల సందర్భంగా తమ స్వంత ప్రాంతాలకు వెళ్లే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్‌మానిటరింగ్ సిస్టం) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు కోరారు. దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లోనే ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి అన్నారు. ఈ ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ వినియోగం వలన ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా పని చేస్తుందన్నారు. పోలీసు స్టేషను పరిధిలోని ప్రజలెవరైనా తాము ఇల్లు విడిచి బయట ప్రాంతాలకు వెళ్తున్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముందస్తు సమాచారాన్ని అందిస్తే ఈ సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారన్నారు.

సామాన్యుల కొనుగోలు శక్తి పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని తద్వారా పారిశ్రామిక ఆర్థిక రంగాలను మెరుగుపరచాలని అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు సీహెచ్. సుబ్బారెడ్డి అన్నారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'పారిశ్రామిక ఉత్పత్తిలో తగ్గుదల-ఆర్థిక మాంద్యం'అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్. సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పారిశ్రామిక ఉత్పత్తిలో తగ్గుదల నమోదు కావడం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రమాద ఘటికగా భావించాలన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి నానాటికి తగ్గుతున్న పర్యవసానమే ఇదన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి గురించి కబుర్లతో కాలక్షేపం చేయకుండా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. ప్రజల నిజ వేతనాలను పెంచే చర్యలు చేపట్టాలన్నారు. ఉదార ఆర్థిక విధానాలు కార్పొరేట్లకు లాభాలు కురిపించి సామాన్యులకు కష్ట నష్టాలను చవిచూపిస్తాయన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఈ చర్చలో విశ్లేషకులు ఆర్.వి సింగరయ్య, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పాల్గొన్నారు.

5,6 తేదీల్లో ఉచిత నాటక ప్రదర్శనలు

విశాలాంధ్ర-అమరావతి: కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం ప్రజా చైతన్యం కోసం సంప్రదాయ కళను ప్రోత్సహించండి కళాకారులను ఆదుకోండి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో శ్రీ సాయి నటరాజనాట్య మండలి సమర్పణలో ఉచిత నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ చెప్పారు. ఈనెల 5వ తేదీ సోమవారం అమరావతిలోని బష్షాండువద్ద సాయంత్రం 7 గంటలకు, 6వ తేదీ మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు ఉచిత నాటకలు ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించారు. ఆదివారం మండల కేంద్రంలో అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తాలుగా చేసి ప్రజలకు అందిస్తున్నది ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలని అన్నారు. ఐదో తేదీ సోమవారం సాయంత్రం దేవ నర్తకి సాంఘిక నాటకం, ఆరో తేదీ మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు రామాంజనేయ యుద్ధం వార్‌సీన్, సత్య హరిచంద్ర పూర్తి ఉచిత నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శించే నాటక కళావేదికకు రంగస్థలం నటులు కీర్తిశేషులు పొదిలి మల్లేశ్వరరావు నామకరణ చేసినట్లు తెలిపారు. ఐదవ నాటక వార్షికోత్సవ సందర్భంగా కవులు కళాకారులు వర్ధమాన సినీనటులకు ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజానాట్య మండలి ఏరియా కార్యదర్శి మున గోటిశ్రీనివాసరావు అధ్యక్షత వహించగా నటులు జాష్టి సత్యామూర్తి, సిహెచ్ ఉదయ శేఖరు, శ్రీనివాసరెడ్డి,యంనాగేశ్వరావు,బత్తిన రామయ్య, ఎన్.శరత్‌బాబు పాల్గొన్నారు.

పట్టుదలతో అద్భుత విజయాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : ప్రేరణ, పట్టుదలతో పాటూ కఠోరశ్రమతో అద్భుతమైన విజయాలు సాధించవచ్చని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని తన కార్యాలయంలో పదవ తరగతిలో 600కి 594 మార్కులు సాధించిన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి కుమార్తె ఆళ్ల యామినీ విద్యాధరిని ఆయన ప్రత్యేకంగా అభినందించి స్వీట్లు తినిపించారు. ఉపాధ్యాయుల గైడెన్స్ తీసుకొని పక్కా ప్రణాళికతో చదివితే విజయాలు వశమవుతాయని అన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. చదువు నుంచి దృష్టి మరల్చే వాటిపై నిరంతరం జాగరూకతతో ఉండాలన్నారు. ఎంతో కష్టపడి చదివిస్తూ ప్రాణమంతా బిడ్డల మీదే పెట్టుకొని బతికే తల్లితండ్రుల ఆశలకు తగ్గట్టుగా రాణించాలన్నారు. యామినీ విద్యాధరి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సివిల్ సర్వీసెస్‌కి ఎంపికై ప్రజలకు, సమాజానికి సేవలందించాలని పెమ్మసాని యామినీకి సూచించారు.

భక్తిని మరింత పెంపొందించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : సమాజంలో భక్తిని మరింత పెంపొందించాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం దాచేపల్లి ఎస్సీ కాలనీలో శ్రీ పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి, శ్రీ జయ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాల ముగింపు నాడు విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులను అభినందించారు. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. ఆలయ భక్త బృందం పాల్గొన్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కుట్టు మిషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ పప్పుల రత్నంతో పాటు వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

రేపు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్యకు పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న మంగళవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళా వేదికపై విద్యా ప్రదాత, ధర్మజ్యోతి డాక్టర్ కొండబోలు బసవపున్నయ్యకు జీవన సాఫల్య పురస్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సేవా సంస్థ కన్వీనర్ గుళ్లపల్లి రాఘవేంద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభాధ్యక్షులుగా నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ వ్యవహరిస్తారని, జ్యోతి ప్రకాశం దేవస్థానం అధ్యక్షులు మస్తానయ్య గావిస్తారన్నారు. సభ నిర్వహణ డాక్టర్ చిట్టినేని శివ కోటేశ్వరరావు నిర్వహిస్తారని, ముఖ్య అతిథిగా డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణయ్య, ఆత్మీయ అతిథిగా డాక్టర్ యర్ర నాగేశ్వరరావు, పురస్కార గ్రహీత పరిచయం మోదుగుల రవికృష్ణ చేస్తారని రాఘవేంద్రరావు వెల్లడించారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్(0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

తిరుపతిలో లెర్నింగ్ సెంటర్ ప్రారంభించిన వేదాంతు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు, ఈ నెల 4న తిరుపతిలోని న్యూ మారుతి నగర్‌లో సరికొత్త లెర్నింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుంది. తాజా వేదాంతు లెర్నింగ్ సెంటర్ ను ప్రారంభించడం ద్వారా అధిక నాణ్యత గల విద్యను మరింత సరసమైనదిగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం వైపు ముఖ్యమైన అడుగు వేస్తున్నట్లు అయ్యింది. అభ్యాస నమూనా అత్యాధునిక సాంకేతికత, డేటా ఆధారిత బోధన, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వాన్ని మిళితం చేసి ప్రభావవంతమైన అభ్యాస అనుభవాలను అందిస్తుంది. భారతదేశం అంతటా 100 శాతం ఆఫ్‌లైన్ కేంద్రాల వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్ తో, జేఈఈ, నీట్, స్టేట్ బోర్డ్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన విద్య కోసం వేదాంతు కొత్త బెంచ్‌మార్క్ ను నిర్దేశిస్తోంది.

శామ్‌సంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్‌లో గాడ్జెట్లు, ఉపకరణాలపై భారీ తగ్గింపులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఈ వేసవిని మరింత వేడెక్కిస్తూ తన బ్లాక్‌బస్టర్ సేల్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్'ను మళ్లీ తెస్తోంది. మే 1 నుంచి ప్రారంభమయ్యే ఈ ఆసక్తికరమైన షాపింగ్ ఉత్సవం, శామ్‌సంగ్ అత్యాధునిక ఉత్పత్తులపై అద్భుతమైన, పరిమిత కాలం కోసం అందించే ప్రత్యేక ఆఫర్లను తీసుకురానుంది. ఈ ఆఫర్లు ప్రత్యేకంగా సాంసంగ్ డాట్ కామ్, శామ్‌సంగ్ షాప్ యాప్, శామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో లభిస్తాయి.

దళిత వాడలో తాగునీటి ఎద్దడి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం దళితవాడలో ని అంబేద్కర్ భవనం ప్రాంగణంలో గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని రోజులుగామరమ్మతులకు గురికావడంతో త్రాగునీటి కొరత తో తీవ్రఇబ్బందులు పడుతున్న స్థానికులు మంచినీటి కుళాయిల ద్వారా సకాలంలో నీరు రావడం లేదని స్థానికుల ఆవేదనత్రాగునీటి కుళాయిల ద్వారా నీటి కొరకు పడిగాపులు పడుతున్న మహిళలు. అధికారులు స్పందించి సమస్య ను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో భగీరథ జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : పురపాలక సంఘం అధ్వర్యంలో ఆదివారం భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు శ్రీ భగీరథ మహర్షి చిత్రపటంనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో క్రీడా సత్తాను గుర్తించండి

ఆసియా అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షులు లలిత్ బనోట్

విశాలాంధ్ర-విజయవాడస్పోర్ట్స్: క్షేత్ర స్థాయిలో నైపుణ్యం ఉన్న అథ్లెట్‌లను గుర్తించాలని ఆసియా అథ్లెటిక్స్ ఫెడరేషన్ అధ్యక్షులు లలిత్ బనోట్ రాష్ట్రంలోని జిల్లా సంఘాల ప్రతినిధులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఏపీఏఏ) వార్షిక సర్వసభ్య సమావేశం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు లలిత్ బనోట్ జూమ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. క్రీడాకారుడి ప్రతిభ రాష్ట్ర, దేశానికే తలమానికంగా నిలుస్తుందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులతోనే మన దేశం ఖ్యాతి సాధిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సత్తా ఉన్న అథ్లెట్‌లకు కొదవ లేదని, క్షేత్ర స్థాయిలో పర్యటించి సత్తా ఉన్న క్రీడాకారులను గుర్తించాలని, అనంతరం వారికి ఉత్తమమైన శిక్షణ అందించి రాష్ట్ర, దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్య జిల్లా, రాష్ట్ర సంఘాలపై ఉందన్నారు. నిడ్ జామ్ పోటీలకు తప్పని సరిగా అన్ని జిల్లాలు ప్రాతినిధ్యం వహించాలని, లేదంటే ఆయా జిల్లా సంఘాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య(ఏఎఫ్ఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆదేశించారు.

పారదర్శకంగా అథ్లెటిక్స్ పోటీలు:

రాష్ట్రంలో అథ్లెటిక్స్ పోటీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.మధుసూధనరావు, ఏ.గౌతమ్‌కిరణ్ తెలిపారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి సీనియర్స్ పోటీలు గుంటూరులో, దక్షణ భారత అంతర జిల్లాల పోటీలు బాపట్లలో, అండర్-23 రాష్ట్ర స్థాయి పోటీలు అనంతపురంలో, రాష్ట్ర స్థాయి జూనియర్స్ పోటీలు ఏలూరులో, ఏపీ క్రాస్ కంట్రీ పోటీలు కాకినాడలో నిర్వహించేందుకు తీర్మానం చేశామన్నారు. ఆసియా అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షులు లలిత్ బనోట్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాలో అండర్%-%10, అండర్%-%12 పోటీలను నిర్వహిస్తామని, క్షేత్ర స్థాయిలో క్రీడా నైపుణ్యాలను గుర్తిస్తామన్నారు. దీని కోసం శ్రీ మ్యాన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆన్‌లైన్ ఎంట్రీలు తీసుకుంటామని, క్రీడాకారులకు మంజూరు చేసే సర్టిఫికెట్‌లలో అత్యంత పారదర్శకంగా వ్యవరిస్తున్నామని, ప్రతి సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. ఏపీఏఏకు కొత్తగా వెబ్‌సైట్ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సింథటిక్ ట్రాక్‌లు లేకపోవడంతో పోటీలను సక్రమంగా నిర్వహించలేక పోతున్నామని చెప్పారు. కాకినాడు, ఏలూరు ప్రాంతాలకు మంజూరైన సింథటిక్ ట్రాక్ పనులు మందకొడిగా సాగుతున్నాయని, పనులు త్వరగా పూర్తి చేయాలని, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం ప్రాంతాలకు సింథటిక్ ట్రాక్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. లెవల్-1, లెవల్-2 కోచ్‌లకు, టెక్నికల్ అఫీషియల్స్‌కు త్వరలో సెమినార్‌లు నిర్వహిస్తామన్నారు. జూనియర్ నేషనల్స్ సర్టిఫికెట్‌కు క్రీడా కోటా కల్పించాలని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో దక్షణ భారత అథ్లెటిక్స్ మానటరింగ్ కమిటీ చైర్మన్ ఆకుల రాఘవేంద్రరావు, ఏపీఏఏ కోశాధికారి సి.హెచ్.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు టి.హరిబాబు పాల్గొన్నారు.

ప్రజలపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దీవెనలు ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలందరిపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక శ్రీనివాస సెంటర్లో జరుగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 54 ఆరాధన మహోత్సవాల్లో భాగంగా దేవరకొండ నాగన్న సత్రం ప్రాంగణంలో నిర్వహించిన స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా వైభవంగా జరుగుతున్న స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ శ్రీనివాస సెంటర్లో ప్రతిఏటా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ పెద్దలను అభినందించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ఉత్సవ కమిటీ పెద్దలు కోటా నూకరాజు, పులవర్తి ఆనంద్, దుర్గాచారి, నారాయణ, పెదపాటి రవి, దుర్గాప్రసాద్, ముందూరి ప్రసాద్, దేవరపల్లి కోటి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఆదివారం పట్టణంలోని గుడ్ మెన్‌పేట, కోతిబొమ్మ సెంటర్, బస్టాండ్ రోడ్డు, సత్యనారాయణపురం, అరవపేట, స్టేటరు పేట తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రిమనోహర్‌తో కలిసి ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం కురిసిన వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము రోడ్లపై నిలిచిన నీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కొద్దిపాటి వర్షానికే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాబోవు వర్షాకాలంలో సమస్య పెద్దదిగా మారే లోపు డ్రైనేజీల అభివృద్ధికి అంచనాలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టంలో దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో పట్టణ వ్యాప్తంగా సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలోని సమస్యలు లెక్కలేనని ఉండడంతో ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ప్రజా సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ఉన్న సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నామన్నారు. రాబోవు నాలుగేళ్లలో పట్టణంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.